# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు పత్రిక

సంపుటి :01    సంచిక :42    శుక్రవారం    07-11-2025    పేజీలు:4    వెల:2/-



క్రైం కౌంటర్ NEWS
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం


రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జీలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# తెలంగాణ ప్రభుత్వ స్కూళ్లలో 2,837 ఉద్యోగాలు..



- ✓ ప్రభుత్వ బడుల్లో కంప్యూటర్ టీచర్ల నియామకం.
- ✓ 2,837 ఐసీటీ బోధకుల భర్తీకి గ్రీన్ సిగ్నల్.
- ✓ నెలకు రూ.15 వేల గౌరవ వేతనంతో ఉద్యోగాలు.

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విద్యను బలోపేతం చేయడానికి, కంప్యూటర్ టీచర్లను (ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లు) నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ నియామకాలు జరుగుతున్నాయి. పొరుగు సేవల విధానంలో నియమితులయ్యే వీరికి నెలకు రూ. 15,000 గౌరవ వేతనం అందిస్తారు. ఈ నియామకాలతో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యకు కొత్త ఊపు రానుంది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విద్యను పటిష్టం చేయడానికి, కంప్యూటర్ టీచర్లు (ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లు) లేదా బోధకులను నియమించాలని ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుంది. దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత ఈ నియామకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం, రాష్ట్రంలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ కంప్యూటర్లు కలిగిన పాఠశాలలు 2,837 ఉన్నట్లు గుర్తించారు. ఈ కంప్యూటర్ ల్యాబ్‌లను పూర్తిగా ఉపయోగించుకోవడానికి.. అలాగే విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ ఇవ్వడానికి, పొరుగు సేవల విధానంలో ఈ కంప్యూటర్ టీచర్లను నియమించనున్నారు. త్వరలో తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ (%ు+టూ%) ద్వారా ఈ నియామక ప్రక్రియ చేపట్టడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఎంపికైన ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లకు ప్రభుత్వం గౌరవ వేతనంగా నెలకు రూ. 15,000 చొప్పున చెల్లించాలని నిర్ణయించింది. ఈ వేతనాన్ని ఏడాదిలో పది నెలలపాటు చెల్లిస్తారు. ఈ ఖర్చును సమగ్ర శిక్షా నిధుల నుంచి వినియోగిం చనున్నారు. కంప్యూటర్ వినియోగంపై పూర్తి అవగాహన ఉన్నవారిని అర్హులు గుర్తించి నియామకాలు చేపట్టనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇరవై ఏళ్ల క్రితం సుమారు 4,200 పాఠశాలల్లో కంప్యూటర్లు సమకూర్చారు. అప్పట్లో ఐదేళ్ల కాలపరిమితికి కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. అయితే వారిని తొలగించిన తర్వాత సరైన పర్యవేక్షణ లేక కంప్యూటర్ ల్యాబ్‌లు నిరుపయోగంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు కొత్తగా నియమించబోయే బోధకులు ల్యాబ్‌ల నిర్వహణతో పాటు, విద్యార్థులకు డిజిటల్ అక్షరాస్యతను అందించడంలో కీలక పాత్ర పోషించనున్నారు. విద్యా శాఖ ఇటీవల చేపట్టిన పలు డిజిటల్ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు కూడా ఈ టీచర్ల నియామకం చాలా అవసరం. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలనే లక్ష్యంతో విద్యాశాఖ.. బెంగళూరుకు చెందిన ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సహకారంతో గత ఏడాది ఫిబ్రవరి నుంచి 1,354 పాఠశాలల్లో 'అసిస్టెడ్ లాంగ్వేజ్ అండ్ మ్యాథ్స్ లెర్నింగ్ ప్రోగ్రామ్'ను అమలు చేస్తోంది. అంతేకాకుండా, ప్రస్తుత వి ద్యా సంవత్సరం నుంచే ఆన్‌లైన్ విధానంలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు గణితం, సైన్స్ పాఠాలు సులువుగా అర్థమయ్యేలా 'ఖాన్ అకాడమీ' తరగతులను కూడా ప్రారంభించారు. ఈ ఆన్‌లైన్, అసిస్టెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌లు విజయవంతం కావాలంటే, కంప్యూటర్లపై, సాఫ్ట్‌వేర్‌లపై పూర్తి అవగాహన ఉన్న బోధకులు తప్పనిసరి. ఈ కొత్త నియామకాలతో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యకు కొత్త ఊపు రానుంది.

# షీ టీమ్స్ అవగాహన సదస్సు



కోదాడ షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు...
కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి...

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 06 ( తోళ్ళ గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో ) గౌరవనీయులైన ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజన్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జయ పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్స్, మహిళల భద్రత, బాలికా చైతన్యం, సైబర్ నేరాలపైన అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ. మల్లేష్ మాట్లాడుతూ, మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై లి1930 లి టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు."టీ సేఫ్ " యాప్ పై విద్యార్థినిలు అవగాహన కలిగియుండాలని అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణు, షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ లు సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భద్రయ్య దశ దిన కర్మ



కీర్తిశేషులు భయ్యా భద్రయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కీసర సంతోష్ రెడ్డి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ మోతే, రాఘవపురం. నవంబర్ 06 ( తోళ్ల గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో) గురువారం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం రాఘవపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వర్గీయ బయ్య భద్రయ్య దశ దిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ భయ్యా భద్రయ్య మరణం వారి కుటుంబానికి తీరంలోటని, వారి ఆత్మకు శాంతి కలగాలని, మరియు వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే.. ఆందోళన బాట తప్పదు



టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: -

గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం నాడు శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది.

# కల్వకుర్తి గచ్చుబావి పురాతన శివాలయం అభివృద్ధి దిశగా..




# చిలుకూరులో ఏఐవైఎఫ్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే.. ఆందోళన బాట తప్పదు

గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉ ందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి గచ్చుబావి పురాతన శివాలయం అభివృద్ధి దిశగా..



సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరిశీలన...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: -

పురాతన దేవాలయాల సంరక్షణ పట్ల ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.గురువారం శంషాబాద్ అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పురాతన దేవాలయాన్ని సందర్శించి.అక్కడ జరుగుతున్న ఆలయ పునరుద్ధరణ మరియు కోనేరు శుద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.అక్కడి నమూనా ఆధారంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో,ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కల్వకుర్తి గచ్చుబావి పురాతన ఎంతో చరిత్ర కల్గిన శివాలయం కోనేరు శుద్ధి దానిని శుద్ధి చేసి పునరుద్ధరించడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకాన్ని, స్థానిక ప్రజల భక్తిని పెంపొందించే దిశగా పరిశీలన.దేవాలయ పరిసరాల పరిశుభ్రత, కోనేరు శుద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో,ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని ఈ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, సాయి, క్రాంతి లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# చిలుకూరులో ఏఐవైఎఫ్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం




క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు నవంబర్ 6 చిలుకూరు మండల రిపోర్టర్

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామం లో ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం పాత చిలుకూరు గ్రామంలోని సిపిఐ కార్యాలయం పుట్టపాక శీను భవన్లో ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షుడు బాలబోయిన మహేష్, ప్రధాన కార్యదర్శి కస్తూరి నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ నాగుల మీరా, ఉపాధ్యక్షులు కొండ రాంబాబు, కాంపాటి రంజిత్, పోతురాజు పుల్లయ్య, సహాయ కార్యదర్శులు షేక్ నాసిర్, దశరథ వీరబాబు, సాయి సాయి తేజ, కోశాధికారి పిల్లుట్ల సంకీర్త, కమిటీ సభ్యులు సిలువేరు సిద్ధార్థ, మాచర్ల కార్తీక్, కొండా శ్రీను, వేణు, సిపిఐ పాత చిలుకూరు కొత్త చిలుకూరు నాయకత్వం, సమక్షంలో వారి సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సేపూరి కొండలు, మండల ప్రధాన కార్యదర్శి,కడారు మధు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన చల్లా శ్రీనివాస్

క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ నవంబర్ 06

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహశీల్దార్(ఎఫ్.ఏ.సి) గా చల్లా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు.గతంలో హుజూర్ నగర్ తహశీల్దార్ గా నాగార్జున రెడ్డి పనిచేసి గ్రూప్1 పరీక్షలలో ఏసిటిఓ ఎంపికై బాధ్యతలు చేపట్టారు. హుజూర్ నగర్ రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో భూ



సేకరణ సెక్షన్ నిర్వహిస్తున్న డి.టి చల్లా శ్రీనివాస్ రావు ను గురువారం తహశీల్దార్ (ఎఫ్ఏసి) గా నియమిస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో హుజూర్ నగర్ తహశీల్దార్ ఎఫ్ఏసి గా చల్లా శ్రీనివాస్ రావు బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ అధి కారులు సిబ్బంది ఆర్డీవో కార్యాలయ అధికారులు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ



క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్నగర్ నవంబర్ 06


స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతన (ఎంపీడీవో ) గా దేవి రెడ్డి సుమంత్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత... చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్...

క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట నవంబర్ 06

సూర్యాపేట జిల్లా పోలీస్ స్పెషల్ బ్రాంచ్ నందు పని చేస్తున్న %ఖూX% గోపగాని సత్యనారాయణ ఇటీవల అకాలంగా మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా గోపగాని సత్యనారాయణ కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు గోపగాని సత్య నారాయణ గారి కుటుంబ సభ్యులకు చేయూత పథకం ద్వారా రెండు లక్షలు చెక్కును అందించారు.. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. గోపగాని సత్యనారాయణ కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని ఎస్పి గారు తెలిపినారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు... పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు..

# సంచలన నిర్ణయం తీసుకున్న తెలంగాణ హైకోర్టు..



తెలంగాణ హైకోర్టు తెలంగాణ యూనివర్సిటీ (టీయూ)లో 2012 నియామకాలపై సంచలన తుది తీర్పునిచ్చింది. రోస్టర్ పాయింట్లు, నిబంధనలు పాటించనందున ఈ నియామకాలు చెల్లవని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు కారణంగా సుమారు 45 మంది ప్రొఫెసర్లు తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు. అయితే.. నిబంధనల ప్రకారం కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకోవచ్చని హైకోర్టు యూనివర్సిటీకి సూచించింది. పది సంవత్సరాలకు పైగా నలుగుతున్న ఈ వివాదం తాజా తీర్పుతో ముగిసినట్లైంది. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్యా వ్యవస్థకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఒక సంచలన తుది తీర్పు వెలువరించింది. తెలంగాణ యూనివర్సిటీ (టీయూ)లో 2012 సంవత్సరంలో జారీ చేసిన నియామక నోటిఫికేషన్‌కు సంబంధించిన కేసులో హైకోర్టు ఆ నియామకాలు చెల్లవని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సుమారు 45 మంది ప్రొఫెసర్లు తమ ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. తెలంగాణ యూనివర్సిటీ 2012లో 91 అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే.. ఈ నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచే అనేక వివాదాలు చుట్టుముట్టాయి. అప్పటి నియామక ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని.. నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చకపోవడం, అలాగే చేర్చకూడని పోస్టులను చేర్చడం వంటి అక్రమాలు జరిగాయని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లు ప్రధానంగా సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మార్చారని.. ఇది నియామకాల్లో రిజర్వేషన్ల విధానాన్ని దెబ్బతీసిందని హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. రోస్టర్ పాయింట్ల విషయంలో ఉన్నత విద్యా సంస్థలు పాటించాల్సిన యూజీసీ నిబంధనలు ఇక్కడ ఉ ల్లంఘించారని ఆరోపించారు. ఈ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘంగా విచారణ చేపట్టి.. గురువారం తన తుది తీర్పును ప్రకటించింది. 2012 నోటిఫికేషన్ చెల్లదని కోర్టు తేల్చి చెప్పింది. అంతే కాకుండా.. తెలంగాణ యూనివర్సిటీకి భవిష్యత్తు కార్యాచరణపై కూడా ఒక కీలక సూచన చేసింది. యూనివర్సిటీ తగిన నిబంధనలను పాటిస్తూ.. పారదర్శక విధానంలో కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు తమ ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడగా.. దీనిపై తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే దానిపై యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వం చట్టపరమైన సలహా తీసుకునే అవకాశం ఉంది. ఒక వేళ దీనిపై ప్రభుత్వం ముందుకు వెళ్లాలనుకుంటే.. హైకోర్టు డివిజన్ బెంచ్ కు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఏదేమైనా తెలంగాణ యూనివర్సిటీలో దాదాపు ఒక దశాబ్ద కాలంగా కొనసాగుతున్న వివాదానికి తెరదించినట్లయింది.

# తెలంగాణ ఎక్సైజ్ శాఖకు అక్టోబర్‌లో కాసుల వర్షం..



తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు అక్టోబర్ నెల కాసుల వర్షాన్ని కురిపించింది. ఒకవైపు పండగల వేళ.. భారీగా మద్యం విక్రయాలు జరగడంతోపాటు.. మరోవైపు కొత్త మద్యం షాప్‌ల కోసం టెండర్లు పిలవడంతో భారీగా ఆదాయం సమకూరింది. గతంతో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్‌లో రాష్ట్ర ఖజానాకు భారీగా డబ్బులు వచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ అక్టోబర్‌లో ఆదాయం రావడం ఎక్సైజ్ శాఖ అధికారులను కూడా ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊపునిస్తూ.. ఎక్సైజ్ శాఖ రికార్డు స్థాయిలో అక్టోబర్ నెలలో ఆదాయాన్ని నమోదు చేసింది. కేవలం ఒకే ఒక్క నెలలో ఏకంగా రూ.6,348 కోట్ల భారీ ఆదాయం ప్రభుత్వ ఖజానాలో జమ అయింది. కొత్త మద్యం పాలసీ అమలు చేయడంతోపాటు.. అక్టోబర్ నెలలో పండుగల సీజన్ కలయికతో ఈ అద్భుతమైన వృద్ధి సాధ్యమైందని అధికారులు తెలిపారు. ఇక ఎక్సైజ్ శాఖకు వచ్చిన ఈ మొత్తం ఆదాయంలో దాదాపు సగం వాటా కొత్త మద్యం పాలసీ మార్పుల ద్వారానే వచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. మరోవైపు.. తెలంగాణలో మొత్తం 2,620 మద్యం దుకాణాలకు 2 ఏళ్ల కాలానికి కొత్త లైసెన్సులు ఇచ్చే ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను ఆహ్వానించగా.. భారీగా స్పందన లభించింది. గతంలో మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఒక్కో షాప్ కోసం రూ.2 లక్షల దరఖాస్తు ఫీజు వసూలు చేసేవారు. అయితే ఈ మొత్తాన్ని వెనక్కి ఇచ్చేవారు కాదు. అయితే ఈసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దరఖాస్తు ఫీజును రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచింది. ఫీజును భారీగా పెంచినా.. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం 95,628 మంది దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. కేవలం మద్యం దుకాణాల దరఖాస్తుల ద్వారానే ఎక్సైజ్ శాఖకు రూ.2,868.8 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక లాటరీలో మద్యం షాపులు దక్కించుకున్న వ్యాపారులు తొలి విడతలో లైసెన్స్ ఫీజులో ఆరో వంతు మొత్తాన్ని అడ్వాన్స్‌గా చెల్లించగా.. అదనంగా మరో రూ.313 కోట్లు ప్రభుత్వానికి అందాయి. దీంతో లైసెన్సుల ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం రూ.3,180 కోట్లు అని లెక్క తేలింది. మరోవైపు.. అక్టోబర్ నెలలో బతుకమ్మ, దసరా వంటి వరుస పండుగలు.. జాతరలు ఉండటంతో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఇక అక్టోబర్ నెలలో మద్యం అమ్మకాల ద్వారా రూ.3,168 కోట్ల ఆదాయం తెలంగాణ ఎక్సైజ్ శాఖకు సమకూరింది. గతేడాది అక్టోబర్‌లో మద్యం అమ్మకాల ద్వారా రూ.2,987 కోట్లు రాగా.. ఈసారి ఆ రికార్డును అధిగమించడం గమనార్హం. ఈ రెండు ప్రధాన వనరుల నుంచి వచ్చిన రూ.6,348 కోట్ల భారీ ఆదాయంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీ ఊరట లభించినట్లయింది. ఈ అదనపు ఆదాయం కారణంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు త్వరగా మంజూరవుతాయని మద్యం సరఫరాదారులు, కాంట్రాక్టర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ భక్తులకు తిరుమల దేవస్థానం శుభవార్త..




# తెలంగాణ భక్తులకు తిరుమల దేవస్థానం శుభవార్త..



తెలంగాణలో భక్తులకు శుభవార్త. రాష్ట్రంలో కొత్తగా మూడు టీటీడీ దేవాలయాలు నిర్మించనున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటించారు. కరీంనగర్, దుబ్బాక, మంథని ప్రాంతాలలో ఈ ఆలయాలు రానున్నాయి. ఇక తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యత మెరుగుపడిందని, స్థానికులకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు గుడ్‌న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మూడు టీటీడీ దేవాలయాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. టీటీడీ ఛైర్మన్‌గా తమ పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. తిరుమల కొండపై కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ పవిత్రతను, సేవా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి బోర్డు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. టీటీడీ ఆధ్వర్యంలో త్వ-రలోనే తెలంగాణలోని కరీంనగర్, దుబ్బాక, మంథని ప్రాంతాలలో కొత్త ఆలయాలను నిర్మించనున్నట్లు బీఆర్ నాయుడు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తిరుమల ప్రసిద్ధ లడ్డూ ప్రసాదం తయారీలో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరిచినట్లు వెల్లడించారు. ప్రస్తుతం లడ్డూలు 10 రోజుల వరకు తాజాగా, వాసన రహితంగా ఉంటున్నాయని భక్తులు చెబుతున్నారన్నారు. భక్తులకు శుభ్రమైన, రుచికరమైన భోజనం అందించడానికి, అన్నప్రసాదం తయారీలో అత్యుత్తమ నాణ్యత గల పదార్థాలను ఉపయోగిస్తున్నామని తెలిపారు. స్థానికులకు మరింత మెరుగ్గా సేవ చేయడానికి, ప్రతి నెల మొదటి మంగళవారం రోజున 3 వేల మంది తిరుపతి స్థానికుల కోసం ప్రత్యేక దర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు వ్యక్తుల పేరు మీద ఉన్న కాటేజీలకు ఆ పద్ధతిని నిలిపివేశామని, ఇకపై కాటేజీలకు దేవతామూర్తుల పేర్లు పెడతామని నాయుడు పేర్కొన్నారు. టీటీడీ కొనుగోళ్ల విభాగంలో జరిగిన అవకతవకలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. తప్పు చేసినట్లు తేలితే, ఎవరినీ ఉపేక్షించకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుపతి విమానాశ్రయం పేరును శ్రీ వెంకటేశ్వర విమానాశ్రయంగా మార్చడంపై త్వరలో కేబినెట్ నిర్ణయం తీసుకుంటుందని నాయుడు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు రద్దు అవుతుందనే ఊహాగానాలను ఆయన ఖండించారు. ట్రస్టును రద్దు చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తిరుమల, ఒంటిమిట్ట ప్రాంతాలలో ఔషధ, పవిత్ర వనాలను అభివృద్ధి చేయాలని టీటీడీ యోచిస్తోందన్నారు. ఇది ఆలయ సంప్రదాయ, పర్యావరణ వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరించారు.

# తెలంగాణ వెదర్ రిపోర్ట్..



తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే 40 శాతం అధిక వర్షపాతం నమోదైంది. నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించడం, అల్పపీడనాలు, 'మొంథా' తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. దీనివల్ల అనేక జిల్లాల్లో వరదలు, పంట నష్టం సంభవించాయి. వర్షాకాలం ముగిసినా.. అకాల వర్షాలు కూడా నమోదయ్యాయి. నేటి వాతావరణం ఎలా ఉందంటే.. తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైంది. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ముందుగానే ప్రవేశించడం.. ఆ తర్వాత వరుస అల్పపీడనాలు, తుపానుల ప్రభావం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు తెలంగాణలో సగటు వర్షపాతం 116.4 సెంటీమీటర్లుగా నమోదైందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ఇది సాధారణ వర్షపాతం 83.8 సెంటీమీటర్ల కంటే 40 శాతం ఎక్కువ కావడం గమనార్హం. వర్షాకాలం ముగిసిన తర్వాత కూడా.. అక్టోబర్ చివరి వారంలో సంభవించిన 'మొంథా' తుపాను రాష్ట్రంపై పెను ప్రభావాన్ని చూపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తుపాను వాయుగుండంగా మారి, చివరికి తుపానుగా బలపడింది. దీని ప్రభావంతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. అనేక ప్రాంతాల్లో కుండపోత వర్షపాతం నమోదైంది. మొంథా తుపాను కారణంగా అక్టోబర్ నెలలో రాష్ట్రంలో 17.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది అక్టోబర్ నెలలో నమోదైన సగటు వర్షపాతం 9 సెంటీమీటర్ల కంటే 95 శాతం అధికం. హనుమకొండ జిల్లాలోని భీందేవుపల్లి గ్రామంలో ఒకే రోజు 42.2 సెంటీమీటర్ల రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది, ఇది గత 51 ఏళ్లలో అక్టోబర్‌లో ఒకే రోజులో నమోదైన అత్యధిక వర్షపాతం. కరీంనగర్, హుజూరాబాద్ వంటి పలు జిల్లాల్లో కూడా 300 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ఈ భారీ వర్షాలు మరియు మొంథా తుపాను వల్ల రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో వరదలు సంభవించాయి, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ అనూహ్య వర్షపాతం పంటలకు తీవ్ర నష్టం కలిగించడంతో పాటు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు కూడా నష్టం వాటిల్లింది. తుపాను హెచ్చరికల నేపథ్యంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు కూడా జారీ చేయబడ్డాయి. సాధారణ వర్షాకాలంలోనే కాకుండా, అకాల వర్షాల కారణంగా మే నెలలో రోహిణి కార్తె సమయంలో కూడా పలు జిల్లాల్లో వర్షాలు కురవడం ఈ ఏడాది వాతావరణంలో నమోదైన విచిత్ర పరిణామం. ఇక నేటి వాతావరణ పరిస్థితి విషయానికొస్తే రాష్ట్రంలో దాదాపు వర్షకాలం పూర్తయిందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇక వానాకాలానికి ఎండ్ కార్డ్ పడినట్లేనని వెల్లడించారు. అయితే పలు జిల్లాల్లో మాత్రం తేలిక పాటి జల్లులు కురిసే ఛాన్స్ ఉందన్నారు. భారీ వర్షాలకు మాత్రం ఎటువంటి అవకాశం లేదని అన్నారు. వాతావరణం పొడిగా ఉంటుందని.. ఉదయం వేళల్లో ఇక చలి మొదలవుతుందని చెప్పారు.

# మీ ఫోన్ హ్యాక్ అయిందా..




సైబర్ నేరగాళ్లు వాట్సాప్‌ను వేదికగా చేసుకొని కొత్త ఎత్తుగడలతో మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో యూజర్లకు ఎమర్జెన్సీ అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా ఏపీకే ఫైళ్లు, కాల్ ఫార్వార్డింగ్ ట్రిక్ ద్వారా హ్యాకింగ్ కేసులు పెరుగుతున్నాయని తెలిపింది. ఆర్టీఏ చలాన్, బ్యాంక్ కేవైసీ అప్‌డేట్, కొరియర్ నోటీస్, వీడియో షేరింగ్ యాప్ వంటి పేర్లతో సైబర్ నేరగాళ్లు ఏపీకే ఫైళ్లను వాట్సాప్ ద్వారా పంపుతున్నారని.. వాటిని ఇన్‌స్టాల్ చేస్తే.. ఫోన్‌లోని మొత్తం సమాచారం హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త విధానంతో మోసాలకు పాల్పడుతున్నారు. రోజురోజుకూ టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ.. ఈ సైబర్ దాడులు కూడా అదే స్థాయిలో పెరిగిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సెల్‌ఫోన్లు హ్యాక్ చేసి.. వాటిలోని డబ్బులు, సున్నితమైన సమాచారం, ఫోటోలు, వీడియోలను స్మార్ట్‌గా కొట్టేస్తున్నారు. ఎక్కడో ఉండి.. ఇక్కడ ఉన్న మన ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు. ఇక సైబర్ పోలీసులు, నిపుణులు ఎన్ని హెచ్చరికలు చేసినా.. ఎంత అవగాహన కల్పించినా.. సైబర్ నేరగాళ్లు మాత్రం రకరకాల కొత్త ఉపాయాలతో ప్రజలను బురిడీ కొట్టించి.. దోచుకుంటున్నారు. ఈ క్రమంలోనే అత్యధిక మంది ఉపయోగించే ఇన్‌స్టంట్ మెసెంజర్ యాప్ వాట్సాప్‌ను బేస్ చేసుకుని కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారు. వాట్సాప్ హ్యాకింగ్ కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీసీఎస్‌బీ) యూజర్లకు వార్నింగ్‌తో కూడిన అడ్వైజరీని జారీ చేసింది. వాట్సాప్ ద్వారా మోసాలు ఏ విధంగా జరుగుతున్నాయి.. ఫోన్ హ్యాక్ అయ్యిందని అనుమానం వస్తే ఏం చేయాలి.. ఫిర్యాదులు ఎలా నమోదు చేయాలనే అంశాలపై పూర్తి వివరాలు వెల్లడించింది. సైబర్ నేరగాళ్లు ఇప్పుడు అమా-యక ప్రజలను టార్గెట్ చేయడానికి ప్రధానంగా రెండు మార్గాలను ఉపయోగిస్తున్నారు. అందులో ఒకటి నకిలీ ఏపీకే ఫైళ్లను పంపించడం.. ఇంకోటి.. కాల్ ఫార్వర్డింగ్ ట్రిక్. సైబర్ నేరగాళ్లు ఈ ఫేక్ ఏపీకే ఫైళ్లను మరీ ముఖ్యంగా ఆండ్రాయిడ్ యూజర్లను టార్గెట్‌గా చేసుకుని పంపిస్తున్నారు. ఆర్టీఏ చలాన్, బ్యాంక్ కేవైసీ అప్‌డేట్, కొరియర్ నోటీస్, లేదా ఫేక్ ఇన్వాయిస్ చెల్లింపులు, కొత్త వీడియో/ఫోటో షేరింగ్ యాప్ పేర్లతో వాట్సాప్‌లో లింకుల రూపంలో డేంజరస్ ఏపీకే ఫైళ్లను పంపిస్తారు. ఇక వాట్సాప్ యూజర్లు ఆ లింక్‌ను నొక్కి.. అందులో వచ్చే యాప్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత.. ఎస్ఎంఎస్/ఓటీపీలు రీడ్ చేసేందుకు అనుమతి ఇవ్వగానే.. సైబర్ నేరగాళ్లు ఆ ఓటీపీని ఉపయోగించి.. అదే ఫోన్ నెంబర్‌తో వాళ్ల ఫోన్‌లో వాట్సాప్‌ను ఓపెన్ చేస్తారు. దీంతో వెంటనే మీ ఫోన్‌లో ఉన్న వాట్సాప్ లాగ్ అవుట్ అవుతుంది. ఇక ఆ వాట్సాప్‌ను తన కంట్రోల్‌లోకి తీసుకున్న సైబర్ నేరగాళ్లు.. ఆ తర్వాత ఫ్రెండ్స్, ఫ్యామిలీని డబ్బు అడగడానికి ఉపయోగించుకుంటారు. ఈ సైబర్ మోసంలో.. సైబర్ నేరగాళ్లు యూజర్‌ను 21లినంబర్‌చ వంటి ఒక స్పెషల్ నంబర్‌ను డయల్ చేయాలని సూచిస్తారు. అది నిజానికి కాల్ ఫార్వార్డింగ్ కోడ్. ఆ కోడ్‌ను డయల్ చేయగానే.. మన ఫోన్లకు వచ్చే ఓటీపీలు, వెరిఫికేషన్ కాల్స్ అన్నీ నేరుగా సైబర్ నేరగాళ్లకు ఫార్వర్డ్ అవుతాయి. దీని ద్వారా మన వాట్సాప్‌ను హ్యాక్ చేస్తారు. హ్యాకింగ్ బారిన పడిన లేదా అనుమానం ఉన్న యూజర్ల కోసం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎమర్జెన్సీ సూచనలు జారీ చేసింది. ఫోన్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి వెంటనే కాల్ ఫార్వర్డింగ్‌ను వెంటనే నిలిపివేయాలని సూచించింది. ముఖ్యమైన ఫోటోలు, ఫైల్స్‌ను వెంటనే బ్యాకప్ చేసుకోవాలని పేర్కొంది. తెలియని లేదా అనుమానాస్పదంగా ఉన్న ఏ యాప్‌నైనా వెంటనే అన్ ఇన్‌స్టాల్ చేయాలని వెల్లడించింది. ఫ్యాక్టరీ రీసెట్ చేసి.. మొబైల్‌లోని మాల్వే-ర్‌ను, రహస్యంగా దాగి ఉన్న ఆప్షన్స్‌ను పూర్తిగా తొలగించాలని హితవు పలికింది. ఇక అవసరమైన యాప్స్‌ను మళ్లీ గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి మాత్రమే ఇన్‌స్టాల్ చేయాలని సూచించింది. వాట్సాప్‌ను మళ్లీ సొంత నంబర్‌తో వెరిఫై చేయండని తెలిపింది.

# 'శివ' సినిమా కాదు అదొక విప్లవం..



అక్కినేని నాగార్జున హీరోగా రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన 'శివ' సినిమా 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలోకి వస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమాను ఒక విప్లవంగా, ట్రెండ్ సెట్టర్‌గా అభివర్ణించారు. సైకిల్ చైన్ సీన్ ఇప్పటికీ గుర్తుండిపోతుందని, నాగార్జున నటన, వర్మ దర్శకత్వ ప్రతిభ అద్భుతమని ప్రశంసించారు. ఈ కల్ట్ సినిమాను నేటి యువతరం చూడాలని, తెలుగు సినిమా గొప్పతనాన్ని తెలుసుకోవాలని చిరు ఆకాంక్షించారు. కింగ్ అక్కినేని నాగార్జున హీరోగా రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'శివ'. ఇండియన్ సినిమాలో ట్రెండ్ సెట్ చేసిన ఈ సినిమా.. ఎన్నో సంచలనకు కేంద్ర బిందువుగా మారింది. ఈ సినిమాని 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. నవంబర్ 14న రీ-రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు సినీ ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. ''శివ' సినిమా చూసిన తర్వాత నేను పూర్తిగా ఆశ్చర్యపోయాను. నా లైఫ్ లో అప్పటికి పెద్ద షాక్. అది సినిమా కాదు.. అదొక విప్లవం. ఒక ట్రెండ్ సెట్టర్. తెలుగు సినిమాకి కొత్త నిర్వచనం చెప్పి, కొత్త ఒరవడికి నాంది పలికిన సినిమా శివ. అందులో ఒక షాట్ ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. అదే సైకిల్ చైన్ లాగే సీన్. అదొక కల్ట్ సీన్. ఇప్పటికీ నా మనసులో నిలిచిపోయింది. నాగార్జున తన నటనలోని తీవ్రత, ఆ చూపుల్లోని తీక్షణత, ఆ కంపోజ్ నటనలో ఉన్న శక్తి నిజంగా ఫెంటాస్టిక్. హీరోయిన్ అమల, విలన్ రఘువరన్.. ఇలా ప్రతీ ఒక్కరు ప్రతీ ఫ్రేమ్ కి ప్రాణం పోశారు" అని అన్నారు. "ఇప్పుడు శివ సినిమా ఈ డిజిటల్ ఎరాలో విడుదల కాబోతోందని తెలిసినప్పుడు నాకు చాలా చక్కని ప్రయత్నం అనిపించింది. నేటి యువతరం, జెన్ జీ కిడ్స్ ఈ సినిమా గురించి తెలుసుకోవాలి. అప్పట్లోనే కాంటెంపరరీ ఫిలింగా ఎలా తీశారనేది తెలుసుకోవాలి. ఇదొక టైమ్ లెస్ ఫిలిం. ఈ కల్ట్ సినిమా సృష్టి వెనకున్న ముఖ్యమైన వ్యక్తి రామ్ గోపాల్ వర్మ. ఆయన విజన్, కెమెరా యాంగిల్స్, లైట్ అండ్ సౌండ్ ప్రొజెక్షన్, ప్రజెంటేషన్.. అన్నీ అద్భుతంగా కొత్తగా వావ్ అనిపించాయి. చెన్నైలో సినిమా చూసిన తర్వాత నాకు చాలా బాగా నచ్చి, ఆయన్ని అభినందించాడనికి ఒక పూల బొకే పంపించాను. ఆ తర్వాత ఫోన్ చేసి మాట్లాడాను. ఆ యువ దర్శకుడు తెలుగు సినిమా భవిష్యత్ అని ఆ రోజే నాకు అనిపించింది. హ్యాట్సాఫ్ టూ రామ్ గోపాల్ వర్మ. శివ రీరిలీజ్ సందర్భంగా నాగార్జున, అమల, రామ్ గోపాల్ వర్మ.. మొత్తం టీంకి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆల్ ది బెస్ట్. ఈ రీరిలీజ్ తో తెలుగు సినిమా ఎంత అడ్వాన్స్ గా ఉందో కొత్త తరానికి తెలియాలి. తెలుస్తుందని అనుకుంటున్నాను. తెలుగు సినిమా ఉన్నంత కాలం 'శివ' మూవీ చిరంజీవిలా చిరస్మరణీయం" అనిన్ చిరు చెప్పుకొచ్చారు.

# సిగ్గు లేదురా నీకు..



నటి రష్మిక మందన 'ది గర్ల్‌ఫ్రెండ్' ప్రమోషన్లలో భాగంగా విద్యార్థులతో ముచ్చటించింది. తన కెరీర్, వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర విషయాలు పంచుకుంది. డేటింగ్, రూమర్స్, 'పుష్ప 3'పై సరదాగా స్పందించింది. జర్నలిజం చదువుకున్న తాను, తనపై వచ్చే వార్తలను చూసి ఆశ్చర్యపోతానని తెలిపింది. ఈ ఇంటర్వ్యూ ప్రోమో వైరల్ అవుతోంది. సౌత్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉంది. ఓవైపు స్టార్ హీరోలతో కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు అప్పుడప్పుడు లేడీ ఓరియెంటెడ్ మూవీస్ చేస్తోంది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా విడుదలకు సిద్ధమైంది. గత కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ తో బిజీగా గడుపుతోంది. ఇందులో భాగంగా లేటెస్టుగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. రష్మిక మందన తాజాగా స్టూడెంట్స్ తో కలిసి ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. స్టూడెంట్స్ అడిగే ప్రశ్నలకు ఆమె తనదైన శైలిలో ఫన్నీ సమాధానాలు చెప్పింది. దీనికి సంబంధించిన ప్రోమో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "మీ గురించి చక్కర్లు కొడుతున్న ఒక నిజమైన రూమర్ ఏంటి?" అని అడగ్గా.. నేను ఏం చెప్పగలను? అది మీ అందరికీ తెలుసని అనుకుంటున్నాను" అంటూ రష్మిక నవ్వేసింది. "నాకు ఇప్పుడు 18 ఏళ్లు. డేటింగ్ చేయడానికి మీరేమైనా మంచి సలహా ఇస్తారా?" అని ఓ స్టూడెంట్ అడగ్గా.. "సిగ్గు లేదురా నీకు.. పద్దెనిమిది సంవత్సరాలకే డేటింగ్ కావాలిరా నీకు?" అని రష్మిక ఎదురు ప్రశ్నించింది. 'పుష్ప 3' ఎప్పుడు ఉంటుంది? అని అడిగితే.. సినిమాలో ఆ బాంబ్ బ్లాస్ట్ అయిన తర్వాత అంటూ ఏదో చెప్పింది. "నా జీవితం ఎలా ఉందో నీకు తెలియదు? కాబట్టి నేనేం చెయ్యాలో నాకు చెప్పకూడదు. నేను జర్నలిజం చదువుకున్నాను. నా గురించి రాసిన వార్తలు చూసినప్పుడు 'ఇది జర్నలిజం కాదుగా?' అనిపిస్తుంది" అని రష్మిక చెప్పుకొచ్చింది.

# పెద్ది రిలీజైన వారానికే ఫంకీ..



## పెద్ది రిలీజైన వారానికే ఫంకీ..




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ 'ఫంకీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గత కొన్నాళ్లుగా సరైన హిట్ లేక ఇబ్బంది పడుతున్న విశ్వక్, ఈ సినిమాతో సత్తా చాటాలని చూస్తున్నారు. 'జాతిరత్నాలు' ఫేమ్ అనుదీప్ కేవీ దర్శకత్వంలో ఈ కామెడీ ఎంటర్టైనర్ తెరకెక్కుతోంది. తాజాగా సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. సమ్మర్ సీజన్ ప్రారంభంలో థియేటర్లలోకి రానుంది. అయితే దానికి వారం ముందే థియేటర్లలోకి వచ్చే 'పెద్ది', 'ది ప్యారడైజ్' సినిమాలతో 'ఫంకీ'కి గట్టి పోటీ ఉండే అవకాశం ఉందని సినీ అభిమానులు భావిస్తున్నారు. మాస్ కా దాస్ గా పిలుచుకునే విశ్వక్ సేన్ కెరీర్ ప్రారంభం నుంచీ డిఫరెంట్ సబ్జెక్ట్స్ ట్రై చేస్తున్నారు. అలాంటి సినిమాలతోనే ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నారు. అయితే గత కొన్నాళ్లుగా అతడికి ఆశించిన విజయాలు అందడం లేదు. ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా, ఎంత కష్టపడినా హిట్టు మాత్రం దక్కడం లేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు 'ఫంకీ' సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ ను లాక్ చేశారు. విశ్వక్ సేన్ హీరోగా అనుదీప్ కేవీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ఫంకీ'. సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ నుంచి ఇటీవలే టీజర్ వచ్చింది. అనుదీప్ మార్క్ కామెడీతో, విశ్వక్ కామెడీ టైమింగ్ తో కూడా టీజర్ ఆకట్టుకుంది. అయితే ఎప్పుడు థియేటర్లలోకి తీసుకొస్తారనేది మేకర్స్ ప్రకటించలేదు. క్రిస్మస్ హాలిడేస్ లో రిలీజ్ చేసే అవకాశం ఉందంటూ ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ ఈ సినిమా క్రిస్మస్ కి రావడం లేదు. వచ్చే ఏడాది సమ్మర్ సీజన్ ప్రారంభంలో రానుంది. 'ఫంకీ' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లుచిత్ర బృందం ప్రకటించింది. అదే రోజు గుడ్ ఫ్రైడే ఉండటం ఈ సినిమాకి కలిసొస్తుందని భావిస్తున్నారు. అయితే దానికి ఒక వారం ముందు రెండు పాన్ ఇండియా సినిమాల రిలీజులు ప్లాన్ చేశారు. రామ్ చరణ్ - డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబోలో రూపొందుతున్న 'పెద్ది' మూవీని మార్చి 27న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. నాని, శ్రీకాంత్ ఓదెల కలయికలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమాని మార్చి 26న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. శ్రీరామ నవమి పండగ సందర్భంగా లాంగ్ వీకెండ్ ని క్యాష్ చేసుకోడానికి 'పెద్ది', 'ది ప్యారడైజ్' సినిమాలు పోటీ పడబోతున్నాయి. కాకపోతే వాటిల్లో ఒక సినిమా వెనక్కి తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. చివరకి ఏ సినిమా బరిలో నిలుస్తుందనే చర్చ నడుస్తున్నటైంలో.. ఇప్పుడు 'ఫంకీ' మూవీ విడుదల తేదీని ప్రకటించారు. కానీ అప్పటికి థియేటర్లలో 'పెద్ది' లేదా 'ది ప్యారడైజ్' సినిమాల సందడి కొనసాగుతూ ఉండే అవకాశం ఉంది. అది విశ్వక్ సేన్ మూవీ ఓపెనింగ్స్ పై ప్రభావం చూపుతుంది. మరి వచ్చే గుడ్ ఫ్రైడే 'ఫంకీ'కి ఎలాంటి అనుభవాన్ని మిగులుస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## పాన్ ఇండియా డైరెక్టర్లని లైన్లో పెట్టిన అల్లు అర్జున్...



అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా 2027లో విడుదల కానుంది. ఇదే సమయంలో ఆయన తదుపరి లైన్ అప్ గురించి నెట్టింట చర్చలు జోరుగా సాగుతున్నాయి. ప్రశాంత్ నీల్, రాజమౌళి, సంజయ్ లీలా భన్సాలీ, బోయపాటి శ్రీను, కొరటాల శివ వంటి టాప్ డైరెక్టర్లతో బన్నీ చర్చలు కొనసాగుతున్నాయి. ఇవన్నీ స్క్రిప్ట్ డిస్కషన్ స్టేజ్‌లో ఉన్నా, ఏ ప్రాజెక్ట్ మొదలైనా అది నెక్ట్స్ లెవెల్ సెన్సేషన్ అవుతుందనే మాట ఖాయం. తెలుగు సినీ ఇండస్ట్రీలో తనకంటూ సెపరేట్ ఇమేజ్, ఫ్యాన్ బేస్ ఏర్పాటు చేసుకున్నాడు అల్లు వారబ్బాయి అల్లు అర్జున్. స్టైలిష్ స్టార్‌గా మొదలైన ఆయన ప్రయాణం తర్వాత ఆర్య, 'బన్నీ', 'ఆర్య 2', 'జులాయి' వంటి చిత్రాల ద్వారా మాస్, క్లాస్ ప్రేక్షకులకు దగ్గర చేసింది. 'సరైనోడు'తో అల్లు అర్జున్ మాస్ స్టార్డమ్‌ను మరింత దృఢం చేసుకోగా, 'అల వైకుంఠపురములో'తో పాన్ ఇండియా స్థాయిలో నెక్ట్స్ లెవెల్ క్రేజ్ సంపాదించుకున్నాడు. ఇక 'పుష్ప: ది రైజ్' సినిమా తర్వాత మాటలే లేకుండా దేశమంతా అల్లు అర్జున్ పేరు మార్మోగిపోయింది. నటనతోనే కాకుండా స్టైల్, యాటిట్యూడ్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ఇవన్నీ ఆయన్ని ఇతర హీరోల కంటే భిన్నంగా నిలబెట్టాయి. 'పుష్ప 2'తో నేషనల్ వైడ్‌గా భారీ క్రేజ్ సొంతం చేసుకున్న అల్లు అర్జున్ ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్లో నటిస్తున్నాడు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ భారీ బడ్జెట్ చిత్రంపై ఇప్పుడే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అట్లీ సినిమా తర్వాత అల్లు అర్జున్ ఏ ప్రాజెక్ట్ చేయబోతున్నాడా? అన్న దానిపై స్పష్టత లేకపోయినా, ఆయన లైనప్ మాత్రం ఇండస్ట్రీని షాక్ చేసే రేంజ్‌లో ఉంది. కేజీఎఫ్ సిరీస్, సలార్‌తో పాన్ ఇండియా డైరెక్టర్‌గా ఎదిగిన ప్రశాంత్ నీల్‌తో 'రవణం' అనే చిత్రంలో బన్నీ నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి. కొన్ని నెలల క్రితం దిల్ రాజు మధ్యవర్తిత్వంతో జరిగిన మీటింగ్ తర్వాత ప్రస్తుతం పూర్తిగా స్క్రిప్ట్ డిస్కషన్ స్టేజ్‌లో ఉన్నారు. వీరి కాంబినేషన్‌లో సినిమా వస్తే అది ఖచ్చితంగా హై ఇన్‌టెన్సిటీ యాక్షన్‌తో కూడిన పాన్ ఇండియా రేంజ్ ప్రాజెక్ట్ అవుతుంది. నెక్ట్స్ రాజమౌళితో కూడా అల్లు అర్జున్ సినిమా చేసే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో చేస్తున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ సినిమా పూర్తి చేయడానికి కనీసం రెండేళ్లు పడుతుంది. ఆ తర్వాత ఏడాది స్క్రిప్ట్ వర్క్ మొదలయ్యే అవకాశముంది. ఏది ఏమైనా, బన్నీ-రాజమౌళి కాంబో అనేది ఇండియన్ సినిమా హిస్టరీలోనే సెన్సేషన్ అవుతుంది. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీతో కూడా అల్లు అర్జున్ సమీక్షలు, స్క్రిప్ట్ వర్క్ కొనసాగిస్తున్నారు. 'పుష్ప' తర్వాత వీరిద్దరూ టచ్‌లో ఉన్నట్లు సమాచారం. భన్సాలీ స్టైల్, బన్నీ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే అది అవార్డ్ రేంజ్ సినిమానే అవుతుందనే అంచనాలు ఉన్నాయి. మరోవైపు మాస్ ఆడియన్స్‌ను మెప్పించగల ప్రాజెక్ట్‌గా సరైనోడు 2 ' కూడా రూపుదిద్దుకునే అవకాశం ఉంది. దర్శకుడు బోయపాటి శ్రీను ఇప్పటికే బేసిక్ ఐడియా రెడీ చేసుకున్నారని సమాచారం. అల్లు అర్జున్ ఒకే గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఈ సినిమా అతి త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాగే కొరటాల శివ కూడా అల్లు అర్జున్ కోసం ప్రత్యేక స్క్రిప్ట్ రాస్తున్నారట. దీనిపై త్వరలోనే ఓ ప్రకటన వచ్చే అవకాశాలున్నాయి. కొరటాల శివ ప్రస్తుతం 'దేవర 2' ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నారు. అయితే ఇందులో ఏ ఒక్క ప్రాజెక్టుకి సంబంధించి కూడా ఎలాంటి ప్రకటన బయటకు రాలేదు. అయితే బన్నీ ఈ లైనప్ సెట్ చేస్తే మాత్రం ఆయన ఇండియాలోనే నంబర్‌వన్ హీరో కావడం పక్కా అని ఆయన అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

## పవన్ కళ్యాణ్‌తో 'బ్రో 2'..



పవన్ కళ్యాణ్, సాయి దుర్గ తేజ్ నటించిన 'బ్రో' సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించలేదు. అయినప్పటికీ, దర్శకుడు సముద్రఖని 'బ్రో 2' తీయడానికి సిద్ధంగా ఉన్నానని, పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే సినిమా పట్టాలెక్కుతుందని ప్రకటించారు. ఈ వార్త పవన్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. 'ఓజీ 2' వంటి భారీ ప్రాజెక్టులున్న నేపథ్యంలో 'బ్రో 2' అవసరమా అని చర్చలు మొదలయ్యాయి. పవన్ కళ్యాణ్, సాయి దుర్గ తేజ్ కాంబినేషన్‌లో వచ్చిన ఫాంటసీ కామెడీ సినిమా 'బ్రో'. ఇది మామా అల్లుళ్లు కలిసి నటించిన ఫస్ట్ మూవీ. 'వినోదయ సితం' అనే తమిళ సినిమాకి ఇది రీమేక్. మాతృకను డైరెక్ట్ చేసిన సముద్రఖని.. కొన్ని మార్పుల చేర్పులతో తెలుగులో తెరకెక్కించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దీనికి స్క్రీన్ ప్లే అందించారు. 2023 జులై నెలాఖరున రిలీజైన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర నిరాశ పరిచింది. పవర్ స్టార్ అభిమానులకు కూడా ఈ సినిమా నచ్చలేదు. అందుకే కలెక్షన్స్ రాలేదు. అయితే అలాంటి చిత్రానికి సీక్వెల్ చేయడానికి స్క్రిప్ట్ రెడీ అయింది. అవును.. మీరు విన్నది నిజమే. 'బ్రో 2' సినిమా చేయడానికి డైరెక్టర్ కమ్ యాక్టర్ సముద్రఖని సిద్ధంగా ఉన్నారు. తమిళంలో తీస్తారో లేదో తెలియదు కానీ.. తెలుగులో మాత్రం పవన్ కళ్యాణ్ తోనే ఈ సీక్వెల్ తీయాలని ఫిక్స్ అయిపోయారు. దీనికి కథ కూడా సిద్ధంగానే ఉంది. పవన్ ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, అప్పుడు సినిమాని పట్టాలెక్కించాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని సముద్రఖని స్వయంగా మీడియా ముఖంగా వెల్లడించారు. 'బ్రో' మూవీకి సీక్వెల్ ఉంటుందని కన్ఫామ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రలు పోషించిన 'కాంత' సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా గురువారం హైదరాబాద్ లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. దీనికి దుల్కర్, రానా, భాగ్యశ్రీ లతో పాటు సముద్రఖని కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'బ్రో 2' మూవీ ప్రస్తావన వచ్చింది. దీనిపై సముద్రఖని స్పందిస్తూ.. ''బ్రో 2' స్క్రిప్టు రెడీగా ఉంది. అన్నగారు సిగ్నల్ ఇస్తే టేకాఫ్ అవుతుంది'' అని అన్నారు. 'బ్రో 2' సినిమా స్క్రిప్ట్ రెడీ అని సముద్రఖని ప్రకటించడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అంతా ఒక్కసారిగా సర్‌ప్రైజ్ అయ్యారు. ఒకింత షాక్ అయ్యారని చెప్పాలి. ఎందుకంటే ఇది వారు ఊహించని అప్డేట్. 'బ్రో' కమర్షియల్ గా పెద్దగా వర్కౌట్ కాలేదన్నది ఓపెన్ సీక్రెట్. ఏదో పవర్ స్టార్ ఇమేజ్, స్టార్ డమ్ కారణంగా మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. కానీ కంటెంట్ పరంగా చూసుకుంటే మాత్రం సాధారణ ప్రేక్షకులతో పాటుగా అభిమానులని కూడా అంతగా మెప్పించలేకపోయింది. అసలు ఆల్రెడీ ఓటీటీలో తెలుగులో అందుబాటులో ఉన్న ఈ రీమేక్ సినిమా పవన్ చేయడంపై అప్పట్లోనే చాలామంది ఫ్యాన్స్ పెదవి విరిచారు. పవన్ కళ్యాణ్ ఈ మధ్యనే 'ఓజీ' సినిమాతో తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీ రిలీజుకు రెడీ అవుతోంది. సుజీత్ డైరెక్షన్ లో ఓజీకి ప్రీక్వెల్, సీక్వెల్ ఉంటాయని ఇప్పటికే ప్రకటించారు. ఓజీ యూనివర్స్ కోసం వెయిటింగ్ అని పవన్ స్వయంగా చెప్పారు. ఇలాంటి క్రేజీ ప్రాజెక్ట్స్ కోసం అభిమానులు ఎదురు చూస్తుంటే, మధ్యలో 'బ్రో 2' లాంటి సినిమా అవసరమా? అని సోషల్ మీడియాలో అప్పుడే డిస్కషన్ మొదలైంది. సముద్రఖని 'బ్రో'కి సీక్వెల్ కాకుండా, ఏదైనా వేరే ఇతర కథతో సినిమా ప్లాన్ చేస్తే బాగుంటుందని ఫ్యాన్స్ సూచిస్తున్నారు. అయినా ఫస్ట్ పార్ట్ ఆశించిన సక్సెస్ సాధించినప్పుడు, దానికి పార్ట్-2 తీయడమేంటో అంటూ పలువురు సెటైర్లు వేస్తున్నారు.

## షూటింగ్ పూర్తి కాకుండానే రూ.100 కోట్ల బిజినెస్..





రాఘవ లారెన్స్ నటిస్తున్న 'కాంచన 4' చిత్రం విడుదలకు ముందే భారీ బిజినెస్ చేస్తోంది. హారర్ కామెడీ జానర్‌లో లారెన్స్ తీసుకువచ్చిన కాంచన సిరీస్‌కు ఉన్న క్రేజ్ కారణంగా, ఈ సినిమా డిజిటల్ మరియు హిందీ రైట్స్ ద్వారా ఇప్పటికే 100 కోట్లకు పైగా బిజినెస్ నమోదు చేసుకున్నట్లు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. పూజా హెగ్డే, నోరా ఫతేహి వంటి తారలు నటిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. రిలీజ్‌కు ముందు వస్తోన్న ఈ వార్తలతో చిత్రంపై హైప్‌ను ఇంకా పెంచింది. హీరో, కొరియోగ్రాఫర్, దర్శకుడు, నిర్మాతగా సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాఘవ లారెన్స్ ఈ స్థాయికి రావడానికి పడిన కష్టం అంతా ఇంతా కాదు. చిన్నప్పుడే పేదరికం, అనారోగ్య సమస్యల కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ ఆశలు వదలకుండా చిన్న చిన్న డాన్స్ గ్రూపుల్లో పనిచేస్తూ సినిమాల్లోకి గ్రూపు డ్యాన్సర్‌గా ఎంట్రీ ఇచ్చి ఇప్పుడు అందరితో చప్పట్లు కొట్టించునే స్థాయికి చేరుకున్నారు. పట్టుదల, డాన్స్‌పై ఉన్న ప్యాషన్ లారెన్స్‌ని కొరియోగ్రాఫర్‌గా ఇండస్ట్రీలో స్థిరపరిచింది. ఆ తరువాత నటుడిగా ఎదగడంలో కూడా తను ఎవరి సాయం కోసం ఎదురుచూడలేదు. స్వీయ శిక్షణ, స్వీయ క్రమశిక్షణ, ప్రేక్షకుల అభిరుచి గ్రహించగల సామర్థ్యంతో ఒక్కో అడుగు బలంగా వేస్తూ స్టార్ హీరో స్థాయికి ఎదిగారు. లారెన్స్ నటించిన సినిమాల్లో 'కాంచన' సిరీస్ ఆయన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. హారర్ జానర్‌కి ఆయన కొత్త కాన్సెప్ట్ తీసుకువచ్చి హారర్‌తో పాటు కామెడీని బాలాన్స్ చేస్తూ కొత్త ట్రెండ్‌ను సృష్టించారు. 'ముని', 'కాంచన', 'గంగ', 'కాంచన 3' చిత్రాలు వరుసగా బ్లాక్‌బస్టర్‌లు కావడంతో ఈ సిరీస్‌కి తమిళం, తెలుగు ప్రేక్షకులలో భారీ ఫ్యాన్‌బేస్ ఏర్పడింది. ముఖ్యంగా భయపెట్టే సీన్ల మధ్య కామెడీ టైమింగ్, ఫీల్‌గుడ్ ఎమోషన్స్, హై ఎనర్జీ యాక్షన్ సీక్వెన్స్, హీరోయిన్ల గ్లామర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. లారెన్స్ కేవలం నటుడిగానే కాదు, దర్శకుడిగానూ ఈ సిరీస్‌ను అద్భుతంగా నడిపించారు. హారర్ కామెడీ జానర్ అంటే ముందుగా గుర్తుకొచ్చేది లారెన్స్ పేరు గుర్తుకురావడంలో కాంచన సిరీస్ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు అదే బ్రాండ్ ప్రభావంతో ' కాంచన 4 ' చిత్రం భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తయ్యే దశలో ఉంది. ఈ చిత్రంలో పూజా హెగ్డే , నోరా ఫతేహి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా బిజినెస్‌కు సంబంధించి వచ్చిన సమాచారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇంకా షూటింగ్ దశలోనే ఉన్న ఈ సినిమాకి అప్పుడే రూ.100 కోట్లకు పైగా బిజినెస్ జరిగిపోయిందట. డిజిటల్ హక్కులతో రూ. 50 కోట్లు, హిందీ రైట్స్‌తో మరో రూ. 50 కోట్లు వచ్చినట్లు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. పూజా హెగ్డే, నోరా ఫతేహి వంటి ప్రముఖ తారలు నటించడం వల్ల దీనికి నార్త్ మార్కెట్‌లో విలువ పెరిగినట్లు తెలుస్తోంది. 'కాంచన 4' కోసం ప్రేక్షకులు చాలా కాలంగా ఎదురుచూస్తుండగా.. తాజా వార్త ఫ్యాన్స్‌కి సంతోషాన్నిస్తోంది. మరి విడుదల తర్వాత 'కాంచన 4' ఏ స్థాయి రికార్డులు సొంతం చేసుకుంటుందో చూడాలి.

## ఇండస్ట్రీలో చాలా కష్టాలు పడ్డాను..



తన నట జీవితం సులభంగా సాగలేదని చెప్పారు కోలీవుడ్ హీరో విష్ణు విశాల్. ఎన్నో సినిమాల్లో నిర్మాతలు మారిపోవడం వంటి సవాళ్లు ఎదురైన తర్వాతనే తానే నిర్మాతగా మారినట్లు వెల్లడించారు. ఆయన నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'ఆర్యన్' ఈ నెల 7న తెలుగు విడుదల కానుంది. ప్రవీణ్.కె దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి హీరోయిన్లుగా నటించారు. తమిళంలో విజయాన్ని సాధించిన ఈ సినిమాను తెలుగు నాట మార్చిన క్లైమాక్స్‌తో విడుదల చేస్తున్నారు. "రాక్షసుడుగా తెలుగు ఆడియన్స్ నా పనిని ప్రేమించారు. 'ఆర్యన్' ఆ స్థాయిలోనే థ్రిల్ ఇస్తుంది" అని విష్ణు విశాల్ తెలిపారు. కోలీవుడ్‌లో తనకంటూ ఇమేజ్ సంపాదించుకున్న హీరోల్లో విష్ణు విశాల్ పేరు ముందు వరుసలో ఉంటుంది. సినిమాల ఎంపికలో నమ్మకమైన కథలకే ప్రాధాన్యం ఇచ్చే నటుడిగా ఆయనకి పేరుంది. స్పోర్ట్స్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చి సినిమా రంగంలో అడుగుపెట్టి ఇక్కడ నిలదొక్కుకున్న ఆయన ఈ ప్రయాణంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. "నాకు వచ్చిన కథలు, పాత్రలు, నా సినిమాల వెనుక ఎంతో కష్టం ఉంది' అని విష్ణు విశాల్ స్వయంగా చెబుతారు. తన చిత్రాలకు నిర్మాతలు మారిపోవడం, ప్రాజెక్టులు నిలిచిపోవడం, రిలీజ్ సమస్యలు..అన్నింటినీ ఎదుర్కొని చివరకు తానే నిర్మాతగా మారిన విష్ణు విశాల్ తన ప్రొడక్షన్‌లో చేసిన చాలా సినిమాలు విజయవంతం కావడంతో ఆయన సినీ ప్రయాణానికి మరింత బలం చేకూర్చింది. ప్రస్తుతం ఆయన నటించిన కొత్త చిత్రం ' ఆర్యన్ ' తెలుగులో విడుదలకు సిద్ధమవుతోంది. ప్రవీణ్.కె దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కథానాయికలుగా నటిస్తున్నారు. తమిళంలో ఇప్పటికే విడుదలై మంచి విజయాన్ని సాధించిన ఈ సినిమా, తెలుగు ప్రేక్షకుల ముందుకు శుక్రవారం(నవంబర్ 7) రానుంది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రమోషన్ కార్యక్రమంలో విష్ణు విశాల్ మాట్లాడారు. "ఆర్యన్' కథలో థ్రిల్, భావోద్వేగాలు, అనుభూతులు సమపాళ్లలో ఉంటాయి. ఇలాంటి థ్రిల్లర్లను చేయడం ఎప్పుడూ ఒక పెద్ద సవాలు. కథే సినిమాను నడిపించాలి. నటన, టెన్షన్ మూడ్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అన్నీ కలిసి ప్రేక్షకుడిని సీటు అంచున కూర్చోబెట్టాలి. తమిళంలో వచ్చినప్పుడు క్లైమాక్స్‌పై కొన్ని భిన్నాభిప్రాయాలు వచ్చాయి. అందుకే తెలుగు వెర్షన్‌లో కొన్ని మార్పులు చేశాం" అని విష్ణు విశాల్ వెల్లడించారు. విష్ణు విశాల్ పేరు వినగానే ప్రేక్షకుల గుర్తుకు మొదట వచ్చే సినిమా ' రాచసన్ '. క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో కొత్త మైలురాయిని సృష్టించిన ఆ చిత్రం తమిళంలో మాత్రమే కాదు తెలుగులో కూడా సంచలనం సృష్టించింది. తెలుగు ప్రేక్షకులకు ఆ సినిమా ' రాక్షసుడు ' పేరుతో రీమేక్‌గా వచ్చింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించినప్పటికీ తమిళ్‌లో విష్ణు విశాల్ నటనతో పోలిస్తే ఆయన తేలిపోయాడని చాలామంది అభిప్రాయపడ్డారు. ఆ సినిమాలోని అన్ని ఎమోషన్స్ ప్రేక్షకుల్ని కట్టిపడేశాయి. అయితే 'రాచసన్' సినిమా విషయంలో తాను చాలా ఇబ్బందులు పడ్డానని, ఆ సినిమాకి 21 మంది నిర్మాతలు మారిపోయారని తాజాగా ఆయన చెప్పుకొచ్చారు. అలాగే 'ఎఫ్.ఐ.ఆర్.', 'మట్టికుస్తీ' సినిమాలకూ నిర్మాతలు మారిన విషయం ఆయన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో వెల్లడించారు. "ఇదంతా చూసిన తర్వాతే నేను స్వయంగా నిర్మాతగా మారాను. నేను ప్రొడ్యూస్ చేసిన సినిమాలు అన్నీ లాభాలు తెచ్చిపెట్టడం నాకు సంతోషం" అని చెప్పారు. దర్శకుడు ప్రవీణ్.కె మాట్లాడుతూ, "ఈ కథ పదేళ్ల క్రితమే నాకు వచ్చింది. మొదట నుంచే తెలుగులో చేయాలనుకున్నా. ఇప్పుడు రెండు భాషల్లో కూడా ప్రేక్షకుల ముందుకు రావడం అదృష్టం" అన్నారు. శ్రద్ధా శ్రీనాథ్ ఇందులో ఒక జర్నలిస్ట్ పాత్రలో కనిపించనున్నారు. మానస చౌదరి ఒక కీలక పాత్రలో నటించారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at Crime Counter Office, Opp Parivarthana school, Narasaraopate Road, Sattenapalle, AP. 522403. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com